మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 188
పేజీలు : 3

బుధవారం 04.02.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## కేబినెట్ నిర్ణయం ఉంటే చాలు

### గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై సుప్రీంకోర్టు



**టీ మీడియా, ఫిబ్రవరి3,ఢిల్లీ బ్యూరో :**
తెలంగాణ రాష్ట్రంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకాల అంశం గత కొంతకాలంగా రాజకీయంగా, న్యాయపరంగా తీవ్ర చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపిక విషయంలో సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చింది. ఎమ్మెల్సీల ఎంపికకు అడ్డంకిగా తమ ఉత్తర్వులు లేవని తేల్చి చెప్పింది. గత సంవత్సరం ఆగస్టు 13 నాటి మధ్యంతర ఉత్తర్వుల్లోనే స్పష్టంగా చెప్పామని జస్టిస్ విక్రంనాథ్ ధర్మాసనం తెలిపింది. కేబినెట్ నిర్ణయానికి అనుగుణంగా గవర్నర్ నిర్ణయం తీసుకోవచ్చని స్పష్టం చేసింది. తమ ఎన్నికపై జారీ చేసిన ఉత్తర్వులు ఎత్తివేయాలని అమిర్ అలీ సుప్రీంకోర్టులో వెకేట్ పిటిషన్ వేశారు. అమిర్ అలీ పిటిషన్‌ను దాసోజు శ్రవణ్ వేసిన ప్రధాన పిటిషన్‌తో జత చేస్తూ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ ధర్మాసనం మార్చి 19కి వాయిదా వేసింది. కేబినెట్ సిఫారసులే కీలకమన్న స్పష్టతతో, ఎమ్మెల్సీల నియామక ప్రక్రియ ఇక ముందుకు సాగనుంది. మార్చి 19న జరిగే తదుపరి విచారణ ఈ అంశానికి పూర్తి పరిష్కారం చూపుతుందా అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగ సంస్థల మధ్య సమన్వయం ఎంత అవసరమో ఈ పరిణామం మరోసారి రుజువు చేసింది.

## భారత్- అమెరికా

# వాణిజ్య ఒప్పందం




- దద్దరిల్లిన పార్లమెంట్
- చర్చ జరపాలని ప్రతిపక్ష సభ్యులుపట్టు
- నిమిషాల్లోఅదానీకి లక్ష కోట్లు లాభం





**టీ మీడియా, ఫిబ్రవరి3,ఢిల్లీ బ్యూరో :**
భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నే స్వయంగా సోషల్‌మీడియా ద్వారా సోమవారం ప్రకటించారు. ఈ అంశంపై మంగళవారం పార్లమెంటు దద్దరిల్లింది. లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రతిపక్ష సభ్యులు ఇటీవల యూరోపియన్ యూనియన్‌తో, తాజాగా అమెరికాతో కుదర్చుకున్న ఒప్పందాలపై చర్చ జరపాలని పట్టుబట్టాయి. దీంతో సభలో గందరగోళం నెలకొంది. రాజ్యసభలో ఈ ఒప్పందాలపై జైరాం రమేష్ చర్చకు లేవనెత్తరు. ఈ విషయంపై రాజ్యసభ స్పీకర్ సి.పి రాధాకృష్ణన్ స్పందించి.. తరువాత చర్చిస్తామని చెప్పి.. సభను మవాయిదా వేశారు. లోకసభలోనూ ఇదే తీరు నెలకొనడంతో.. దిగువ సభ కూడా వాయిదా పడింది.కొత్తగా ప్రకటించిన భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చ చేపట్టాలంటూ కాంగ్రెస్ ఎంపి కె.సి.వేణుగోపాల్ వాయిదా తీర్మానం సమర్పించారు. నివేదించబడిన ఒప్పందంలో గణనీయమైన ఆర్థిక, వ్యవసాయ, వ్యూహాత్మక చిక్కులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం అధికారిక పకటన చేయలేదు అలాగే పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోలేదని అన్నారు. ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంలో నిబంధనలు, షరతులు దేశ ప్రజలు తెలుసుకునే హక్కు ఉందని, అదేవిధంగా ప్రభుత్వం అన్ని వివరాలను పార్లమెంట్ మరియు దేశ ప్రజల ముందు ఉంచడం అత్యవసరం అని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ అంశం ఆవశ్యకత, ప్రజాప్రాముఖ్యత దృష్ట్యా, ఈ అంశంపై వాయిదా తీర్మానం ద్వారా తక్షణ చర్చకు అర్హత ఉందని పేర్కొన్నారు.

### అదానీకి నిమిషాల్లో లక్ష కోట్లు పెరిగిన లాభం

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారతదేశంపై సుంకాల తగ్గింపు ప్రకటనకు స్టాక్ మార్కెట్ నుంచి సానుకూల స్పందన వచ్చింది. ట్రంప్ ప్రకటన తర్వాత స్టాక్ మార్కెట్ లాభాల బాటలో దూసుకుపోయింది. దీంతో అదానీ గ్రూప్ షేర్లు భారీగా పెరిగాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ నుంచి సంఘి ఇండస్ట్రీస్ వరకు గ్రూప్‌లోని 10 కంపెనీల షేర్లు అనూహ్యంగా పెరిగాయి. కేవలం ఒక్క రోజులో వాటి విలువలు రూ.1 లక్ష కోట్లకు

మిగతా 3లో..

## కౌన్సిలర్‌కు రూ.అర కోటి, చైర్‌పర్సన్‌కు రూ.5 కోట్లు

### ధన బలమున్నోళ్లకే బీ-ఫారం



**టిమీడియా, ఫిబ్రావరి 3, హైదరాబాద్ బ్యూరో**
రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ విన్నా మున్సిపల్ ఎన్నికల పేరే వినిపిస్తుంది. ఈనేపథ్యంలో రాజకీయ ధన సమీకరణాలు జోరుగా సాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 7 నగరపాలక, 116 పురపాలిక సంఘాలకు ఈ నెల 11న పోలింగ్? జరగనుంది. రాజకీయఅనుభవం, వరుసగా గెలుపొందిన చరిత్ర, సామాజిక వర్గాల మద్దతు ఇవేవీ అభ్యర్థుల ఎంపికకు కొలమానం కావడం లేదు. ఆయా పార్టీల ముఖ్య నాయకులు, అధ్యక్షుడు కాసులున్న వారి వైపే మొగ్గు చూపుతున్నారు.

మిగతా 3లో..

## మోదీ వణికిపోయి దేశాన్ని అమెరికాకు అమ్మేశారు

### రాహుల్ గాంధీ



**టీ మీడియా, ఫిబ్రవరి3, డిల్లీ బ్యూరో :** అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు ప్రధాని నరేంద్ర మోదీ రాజీపడ్డారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఈ ఒప్పందం ద్వారా రైతుల కష్టాన్ని, దేశాన్ని అమ్మేశారని ధ్వజమెత్తారు. ఈ విషయాన్ని అన్నదాతలు అర్థం చేసుకోవాలని రాహుల్ పిలుపునిచ్చారు. అదానీపై అమెరికాలో కేసు, ఎప్‌స్టీన్ ఫైల్స్ కారణంగానే ప్రధాని రాజీపడ్డారని విమర్శించారు. ఈ విషయాలు దేశ ప్రజలకు తెలియకుండా ఉండేందుకు లోక్‌సభలో తన ప్రసంగాన్ని అధికార పక్షం అడ్డుకుందని రాహుల్ ఆరోపించారు.

మిగతా 3లో..

## 7న ఓలా, ఉబెర్, ర్యాపిడో డ్రైవర్ల సమ్మె




**టీ మీడియా, ఫిబ్రవరి3,ఢిల్లీ బ్యూరో :**
ఓలా, ఉబెర్, ర్యాపిడో డ్రైవర్లు దేశ వ్యాప్త సమ్మెకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 7వ తేదీన దేశ వ్యాప్తంగా స్ట్రైక్ నిర్వహిస్తామని హెచ్చరించారు. తమ శారీరక శ్రమను ఈ ప్లాట్ ఫామ్స్ దోచుకుంటున్నాయని.. దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడానికి వ్యతిరేకంగా సమ్మెకు దిగుతున్నట్లు తెలంగాణ యప్ బేస్డ్ డ్రైవర్స్ ఫోరమ్ మంగళవారం ప్రకటించింది.మరిన్ని కనుగొనండిజీవనశైలి చిట్కాలుప్రభుత్వ ఉద్యోగ పరీక్ష కోచింగ్రంగారెడ్డి వార్తలుజిల్లా పర్యాటక గైడ్విజయవంతమైన వ్యక్తుల ఆత్మకథలురైలు టికెట్లు ఆన్‌లైన్ బుకింగ్జాతీయ వార్తలుతెలుగు వార్తల సేవహైదరాబాద్ వార్తలుసినిమా సమీక్షలుమోటార్ వెహికల్ అగ్రిగేటర్ గైడ్ లైన్స్, 2025 విడుదల చేసినప్పటికీ.. కంపెనీలు ఏకపక్షంగా చార్జీలు నిర్ణయిస్తున్నాయని ఆరోపిస్తున్నారు. డ్రైవర్ల నుంచి దోపిడీ చేస్తున్నాయని.. దీంతో డ్రైవర్లు నష్టపోతున్నారని.. అప్పులపాలవుతున్నట్లు చెబుతున్నారు. డ్రైవర్ల పరిస్థితులపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడాని ఖండిస్తున్నట్లు తెలిపారు. కంపెనీల అత్యాశ కారణంగా డ్రైవర్లతో పాటు ప్రయాణికులు కూడా నష్టపోతున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మినిమమ్ బేస్ చార్జీలు నిర్ణయించడంలో విఫలమయ్యాయని ఆరోపిస్తున్నారు. ప్లాట్ ఫామ్ లు డ్రైవర్ల ఆదాయాన్ని దోచుకోవడంతో తీవ్రమైన భారం పడుతున్నట్లు చెబుతున్నారు. పెట్రోల్ డీజిల్ ఖర్చులు పెరుగుతుండటం, వెహిల్ మెయింటెనెన్స్ ఖర్చులు, ఇన్సూరెన్స్ తదితర ఖర్చులను డ్రైవర్లపైనే కంపెనీలు వేస్తున్నాయని.. దీంతో పూటగడవటం కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మినిమబ్ బేస్ చార్జీలను నిర్ణయిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అదే విధంగా కంపెనీలు ప్రైవేట్ వాహనాలను వినియోగిస్తూ తమ పొట్టకొడుతున్నాయని దీన్ని నివారించాలని కోరుతున్నారు. ఈ అంశంపై ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వాలను వేడుకున్నా లాభం లేకుండా పోయిందని.. అందుకే దేశ వ్యాప్త సమ్మెకు దిగనున్నట్లు గిగ్ వర్కర్ల యూనియన్ ప్రకటించింది.గతంలో క్రిస్మస్ (డిసెంబర్ 25), న్యూ ఇయర్ (డిసెంబర్ 31) సందర్భంగా స్ట్రైక్ నిర్వహించారు. హైదరాబాద్‌లో మొత్తం 2 లక్షల మంది గిగ్ వర్కర్లలో 50 వేల మంది డిసెంబర్ 31 సమ్మెలో పాల్గొన్నట్లు యూనియన్ ప్రసిడెంట్ తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే మరింత ఉధృతంగా సమ్మె నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

### మున్సిపల్ ఎన్నికలు, రాజకీయ పరిణామాలపై చర్చ



**టిమీడియా, ఫిబ్రావరి 3, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలపై సీఎం రేవంత్? కొంతమంది మంత్రులతో త్షజాగా సమావేశమయ్యారు. ఈరోజుతో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియతో పాటు బీ-ఫాం అందజేత కార్యక్రమాలు కూడా పూర్తయ్యాయి. ఇప్పటికే అభ్యర్థుల తరఫున జోరుగా కొనసాగుతున్న ప్రచారం మరింత విస్తృతం కానుంది. 116 మున్సిపాలిటీలకు, 7 కార్పొరేషన్‌లకు ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరగనుంది. వారం రోజులపాటు ప్రచారం నిర్వహించుకునేందుకు అవకాశం ఉండడంతో వ్యూహాలకు అధికార పార్టీ పదును పెడుతోంది.అందులో భాగంగా ఇవాళ పార్లమెంట్ వారీగా ఇంఛార్జిలుగా వ్యవహరిస్తున్న మంత్రులు, సీనియర్ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయా పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో తాజా రాజకీయ పరిణామాలతో పాటు పార్టీ బలాబలాలు, ప్రచార వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇంఛార్జి మంత్రులు, సీనియర్ నాయకులు చర్చిస్తున్నారు.పార్లమెంటు నియోజక వర్గాల వారీగా తాజా పరిస్థితులపై చర్చ ముగిసిన తరువాత ఆయా మున్సిపాలిటీలల్లో పార్టీ పరంగా అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే మున్సిపాలిటీల వారీగా డీసీసీ అధ్యక్షుల నుంచి పీసీసీ నివేదికలు తెప్పించుకుంది. ఆ నివేదికల ఆధారంగా సమీక్ష నిర్వహిస్తున్నట్లు పీసీసీ వర్గాలు వెల్లడించాయి.

## అధికార పార్టీకి ఇజ్జత్ కా సవాల్

మిగతా 3లో..

## కాగితాలు చించి విసిరిన విపక్ష సభ్యులు

- 8 మంది ఎంపీలు సస్పెండ్



**టీ మీడియా, ఫిబ్రవరి3, డిల్లీ బ్యూరో :**
లోక్‌సభలో మరోసారి తీవ్ర గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యుల ఆందోళనలతో సభ కార్యకలాపాలు మంగళవారం పూర్తిగా స్థంభించాయి. స్పీకర్ చైర్‌పై నిరసన వ్యక్తం చేస్తూ కొందరు సభ్యులు కాగితాలు చించి విసరడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆ ఘటనపై కఠినంగా స్పందించిన స్పీకర్‌మొత్తం బడ్జెట్‌సమా వేశాలకాలానికి ఎనిమిదివిపక్షస భ్యులనుసస్పెండ్‌చేశారు మంగళవారం మధ్యాహ్నం పలు సార్లు వాయిదాల అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు సభ మళ్లీ సమావేశమైంది. ఆ సమయంలో చైర్‌లో ఉన్న ఎంపీ దిలీప్ సైకియా సభను ప్రారంభించగానే విపక్ష సభ్యులు నిరసనలు చేపట్టారు. నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లిన కొందరు సభ్యులు పత్రాలు చించి స్పీకర్ వైపు విసరడం కలకలం రేపింది. సభా మర్యాదలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు ఎనిమిది మంది కాంగ్రెస్ సభ్యులను గుర్తించారు.సస్పెండ్ అయిన వారిలో ఎంపీలు హిబీ ఈడెన్, అమరీందర్ సింగ్, రాజా వారింగ్, మాణికం ఠాగూర్, గుర్జీత్ సింగ్, కిరణ్‌కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు. వీరిపై మిగిలిన బడ్జెట్ సమావేశాల కాలానికి సస్పెన్షన్ విధించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తీర్మానం ప్రవేశపెట్టారు. ఆ తీర్మానాన్ని సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. అనంతరం తీవ్ర గందరగోళం కొనసాగడంతో లోక్‌సభ బుధవారానికి వాయిదా పడింది.

**పార్లమెంట్ వెలుపల నిరసన**

మరోవైపు, ఎంపీల సస్పెన్షన్‌పై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో పార్టీ ఎంపీలు పార్లమెంట్ భవనం వెలుపల నిరసన వ్యక్తం చేశారు. అవన్నీ ప్రజాస్వామ్య హక్కులను హరించే చర్యలని తెలిపారు. విపక్ష స్వరాన్ని అణిచివేస్తున్నారని వారు ఆరోపించారు. సభ్యులను సస్పెండ్ చేయడం అన్యాయమని, వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**పోరాటం చేస్తాం**

లోక్‌సభ నుంచి సస్పెండ్ అయిన తర్వాత హిబీ ఈడెన్ మాట్లాడుతూ, "ప్రతిపక్ష నాయకుడు పార్లమెంటు లోపల ఎందుకు మాట్లాడలేకపోతున్నారో స్పష్టంగా చెప్పారు. దానికి కారణం ప్రధానమంత్రి అమెరికా ముందు లొంగిపోయిన తీరు, వాణిజ్య ఒప్పందం కుదిరిన విధానం, ఆ ఒప్పందంలో జరిగిన అక్రమాలే. ఎప్?స్టీన్ విషయం పార్లమెంటులో చర్చించాల్సిన అంశం, కానీ ఈ విషయాలేవీ చర్చించడం లేదు. మేం సభ లోపల, వెలుపల మా నిరసనను కొనసాగిస్తాం. మా ఎనిమిది మంది ఎంపీలను సస్పెండ్ చేశారు, కానీ మేం పార్లమెంటు లోపల, వెలుపల మా పోరాటాన్ని కొనసాగిస్తాం" అని తెలిపారు.అయితే లోక్?సభలో గందరగోళానికి కారణంగా భారత్?- చైనా సరిహద్దు ఘర్షణలకు సంబంధించిన అంశం నిలిచింది. 2020లో జరిగిన భారత్- చైనా ఘర్షణలపై మాజీ ఆర్మీ చీఫ్ నరవణె రాసిన ప్రచురితం కాని పుస్తకంలోని కొన్ని విషయాలను సభలో ప్రస్తావించాలని రాహుల్ గాంధీ ప్రయత్నించారు. అయితే అవి అధికారికంగా వెలువడని సమాచారమని పేర్కొంటూ స్పీకర్ అనుమతి ఇవ్వలేదు. దీంతో కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ నిరసనలు ప్రారంభించారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ, ప్రభుత్వం కీలక జాతీయ భద్రతా అంశాలపై చర్చకు భయపడుతోందని ఆరోపించారు. సైన్యానికి సంబంధించిన విషయాలపై పారదర్శకత ఉండాలని, పార్లమెంట్‌లో చర్చించేందుకు అవకాశం ఇవ్వాలని అన్నారు. సభలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడమే కాకుండా సభ్యులను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. మరోవైపు అధికార పక్షం మాత్రం విపక్షంపై మండిపడింది. సభా నియమాలను పాటించకుండా, అల్లరి సృష్టించడం సమంజసం కాదని పేర్కొంది. సభా కార్యకలాపాలను అడ్డుకోవడం ప్రజల సమస్యల పరిష్కారానికి ఆటంకమని వ్యాఖ్యానించింది. చర్చలు జరపడానికి సభ ఉందని, హింసాత్మక చర్యలు సరైన మార్గం కాదని తెలిపింది. ఇటీవల కాలంలో లోక్‌సభ, రాజ్యసభల్లో తరచూ జరుగుతున్న నిరసనలతో సభా సమయం వృథా అవుతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. బడ్జెట్ సమావేశాల కీలక దశలో పలు ఘటనలు జరగడం గమనార్హం.

# 3 షిఫ్టుల్లో 2480మంది కూలీలు, 120 ట్రాక్టర్లు

- మేడారంలో స్వచ్ఛ భారత్

**టీ మీడియా, ఫిబ్రవరి3, ములుగు :**
మేడారంలో నిర్వహించిన సమ్మక్క, సారలమ్మ మహాజాతరలో ముగియడంతో చెత్తా చెదారాన్ని తొలగించేందుకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులపై పడ్డారు. వేలాది మంది కూలీలు, వందల సంఖ్యలో అధికారులు, పెద్ద పెద్ద యంత్రాల సాయంతో వ్యర్థాల తొలగింపు పనులు చేపట్టారు. ఈ నెల 4 నాటికి అంటే బుధవారం స్వచ్ఛ మేడారంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన పనులు ముమ్మరంగా సాగుతున్నాయని అధికారులు తెలపారు.



**2,480 మంది కూలీలతో**
వనదేవతలను దర్శించుకోవడానికి జాతరకు కోటి మందికి పైగా భక్తులు రావడంతో చిలకలగుట్ట, జంపన్నవాగు, రెడ్డిగూడెం, ఊరట్టం, కన్నెపల్లి, కొత్తూరు, నార్లాపురం తదితర ప్రాంతాల్లో వ్యర్థాలు భారీ స్థాయిలో పేరుకుపోయాయి. లక్షలాది మంది మేడారం తరలివచ్చి నాలుగు రోజుల పాటు విడిది చేయడంతో మేడారం పరిసర ప్రాంతాల్లో జంతు కళేబరాలు, ప్లాస్టిక్ వస్తువులు, చెత్తాచెదారం వంటివి పేరుకుపోయాయి. వీటిని తొలగించేందుకు 2,480 మంది కూలీలు మూడు షిఫ్టుల్లో నిరంతరంగా పనులు చేస్తున్నారు. 22 జిల్లా పంచాయతీ అధికారులు, 41 మంది డీఎల్పీవోలు, 76 మంది ఎంపీవోలు, 688 మంది పంచాయతీ సెక్రటరీలు పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు.

**యంత్రాల వినియోగం**
జాతర ప్రాంగణంలో వ్యర్థాల సేకరణ, డంపింగ్ యార్డులకు తరలింపు, పూడ్చివేత పనుల కోసం యంత్రాలను అధిక సంఖ్యలో వినియోగిస్తున్నారు. కూలీలు సేకరించిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు 120 ట్రాక్టర్లలో డంపింగ్ యార్డులకు వేగంగా తరలిస్తున్నారు. ఇందుకోసం మేడారం, ఊరట్టం, వెంగ్లాపురం, నార్లాపురం పంచాయతీల్లో 15 డంపింగ్ యార్డులను సిద్ధం చేశారు. ట్రాక్టర్లలో తీసుకొచ్చిన వ్యర్థాలను కాల్చివేయకుండా ఒక దగ్గరికి చేర్చి చెత్త కుప్పలపై మట్టి కప్పుతున్నారు. ఇలా చేయడం ద్వారా తీవ్ర స్థాయిలో కాలుష్యం వెలువడకుండా ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

**ఈగలు, దోమల నివారణకు చర్యలు**
జాతర కారణంగా మేడారం, పరిసర గ్రామాల్లో ఈగలు, దోమల వ్యాప్తి తీవ్రంగా పెరిగింది. వీటి నివారణకు ఈసారి వినూత్నంగా చర్యలు చేపట్టారు. 1,250 క్వింటాళ్ల బ్లీచింగ్ పొడిని వ్యర్థాలు, మురుగునీటి నిల్వలపై చల్లించే కార్యక్రమం చేపట్టారు. 3 ట్రాక్టర్ కెమికల్ స్ప్రేయర్లతో డెల్టాపాగ్, పైథ్రీన్, మెలాసిన్, థీమాపాస్, బయోలిన్, బయోడైవర్సీ అనే మందులను స్ప్రే చేయిస్తున్నారు. మంత్రి సీతక్క మేడారాన్ని గ్రామ ప్రజలకు తిరిగి అద్దంలా ఇస్తామని చెప్పిన సంగతి తెలిసిందే. బుధవారం రోజు తిరుగువారం పండుగ ఉంటుందని తెలిపారు. ఆ లోపు పారిశుద్ధ్య పనులను చేస్తామని చెప్పిన సంగతి తెలిసిందే. సమ్మక్క సారలమ్మల వనప్రవేశంతో మహాజతర పూర్తయినప్పటికీ భక్తుల సందడి మాత్రం తగ్గడం లేదు. ఇంకా మేడారం వచ్చి అమ్మవారి గద్దెలను దర్శనం చేసుకుంటూనే ఉన్నారు. జనవరి 31 నాటికి మహాజాతర పూర్తయినప్పటికీ భక్తుల రద్దీ ఏ మాత్రం తగ్గినట్లు కనిపించడం లేదు. నిత్యం ఇంకా లక్షల సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారు. దీంతో జాతర పరిసరాల్లో కూలీలు వ్యర్థాలను సేకరిస్తున్నప్పటికీ మళ్లీ పేరుకు పోతున్నాయి. పారిశుద్ధ్య సమస్యను సవాల్‌గా స్వీకరించాం. ఈ నెల 4న జరగనున్న తిరుగువారం పండగ నాటికి మేడారంను అద్దంలా మార్చేందుకు అందరం తీవ్రంగా కృషి చేస్తున్నాం" –వెంకయ్య, ములుగు జిల్లా పంచాయతీ అధికారిమేడారం జాతరకు ఓ వైపు భక్తులు తరలివస్తుండగా మరోవైపు చిరు వ్యాపారులు తమ గుడారాలను ఖాళీ చేసి తమ స్వస్థలాలకు వెనుదిగురుతున్నారు. సోమవారం భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మేడారం మహా జాతర సందర్భంగా దేవదాయ శాఖ అధికారులు మొత్తం 788 హుండీలను ఏర్పాటు చేశారు. జాతర ముగియడంతో వాటిని ఆర్టీసీ కార్గోలో హనుమకొండలోని టీటీడీ కల్యాణమండపానికి జాగ్రత్తగా తరలిస్తున్నారు. సోమవారం గద్దెల వద్ద మళ్లీ కొత్తగా 40 హుండీలను ఏర్పాటు చేశారు.




## కార్మికవర్గాలకు పూర్తి మద్దతు

**టి మీడియా, ఫిబ్రవరి 3,మేడ్చల్:**
బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాల చర్చ పార్లమెంట్లో లేకుండా ఎన్నిక సంఘాలను సంప్రదించకుండా కార్మికుల అభిప్రాయాలు లేకుండా కార్మికులు సాధించుకున 29 చట్టాలను హక్కులను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా దేశంలో అమలు చేసింది. ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తూ కార్మికవర్గాలకు పూర్తి మద్దతు తెలియజేస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు కందడి సుదర్శన్ రెడ్డి ఈనెల 12 వ తేదీన జరిగే ధర్నాకు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లేబర్ అధ్యక్షుడు కావాలి గోపాల్ ముదిరాజ్, కొంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరీ ప్రశాంత్ గౌడ్, మేడ్చల్ జిల్లా లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లేబర్ సెల్ ఉపాధ్యక్షుడు చెవిటి శ్రీనివాస్ ,పూర్ణచందర్ రావు, షేక్ ఇబ్రహీం, జయభేరి గోపాల్ రెడ్డి,వరుణ్ రాజ్,కావలి నవీన్,సీఐటీయూ నాయకులు బి. లింగస్వామి.ఆర్. సత్యం.ఏస్. సత్యనారాయణ. శ్రీనివాస్. నాగన్న. టి యూ సి ఐ నాయకులు. ప్రవీణ్. సదానంద్. వెంకటేష్. శివయ్య,కార్మిక వర్గాల లీడర్లు, కార్మికులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి సూసైడ్

- భర్త ఏమన్నారంటే?

**టీ మీడియా, ఫిబ్రవరి3,హైద్రాబాద్ బ్యూరో :**
ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న తల్లి విజయశాంతి రెడ్డి కేసులో ఊహించని ట్విస్ట్ నెలకొంది. ఇటీవల తన ఇద్దరు పిల్లలతో కలిసి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఏదో బలమైన కారణమే ఉందని రైల్వే పోలీసులు అనుమానిస్తున్నారు.. విజయశాంతి రెడ్డి మొబైల్ ఫోన్, ల్యాప్ టాప్‌ను సి సీస్ పోలీసులకు పంపారు. మొబైల్‌లో కొన్ని అనుమానిత మెసేజ్‌లు గుర్తించారు. ఆ దిశగా దర్యాప్తు చేస్తున్నామని రైల్వే పోలీసులు తెలిపారు.. ఈ కేసుకు సంబంధించి రైల్వే డీఎస్పీ తాజాగా ఎన్టీవీతో మాట్లాడారు. "ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న విజయ శాంతి రెడ్డి కేసులో ఇంకా దర్యాప్తు కొనసాగుతోంది.. కుటుంబ సభ్యులను విచారించాం. ఎలాంటి కుటుంబ కలహాలు లేవు అని చెప్తున్నారు.. ఉద్యోగం చేస్తున్న సంస్థలో కూడా విచారించాం. అక్కడ కూడా ఎలాంటి సమస్యలు లేవు..



విజయరెడ్డి, ఇద్దరు పిల్లలని తీసుకుని 30న అర్ధరాత్రి స్టేషన్‌కు వచ్చారు.. ఫ్లాట్ ఫాంపై కొద్దిసేపు పిల్లలతో కలిసి తిరిగారు. చర్లపల్లి వైపు ట్రాక్ పై నడుచుకుంటూ వెళ్ళి.. గూడ్స్ ట్రైన్ వస్తున్న సమయంలో ట్రాక్ మధ్యలో నిల్చున్నారు. గూడ్స్ ట్రైన్ లోకో పైలట్ ప్రత్యక్ష సాక్షిగా ఉన్నారు. ఇతను చెప్తున్న ప్రకారం.. ట్రాక్ మధ్యలో ముగ్గురూ ఒకరిని ఒకరు గట్టిగా హత్తుకుని నిల్చున్నారు. గట్టిగా కేకలు వేస్తూ తప్పుకోండి అని అరుస్తున్న కూడా పక్కకు జరగలేదని చెప్తున్నాడు.. కారులో సూసైడ్ నోట్ లభ్యమైంది.. నా చావుకి ఎవరూ కారణం కాదు. బతకడం భారంగా ఉంది అని రాసి ఉంది. 28న వాళ్ళ పెళ్లి రోజు అని తెలిసింది.. 31న భర్త పుట్టిన రోజు అని తెలిసింది.. బంధువులు ఒకరు చనిపోయారు.. వెళ్ళాలి అని హాస్టల్ లో ఉన్న పిల్లలను తీసుకెళ్లింది తల్లి.. విజయశాంతి మొబైల్ ఫోన్‌ను సీసీఎస్‌కి పంపించాం. లాస్ట్ కాల్ డీటెయిల్స్, అందులో ఉండే సమాచారంతో మరికొన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది. ఆమె ల్యాప్ టాప్‌ను కూడా సైబర్ క్రైమ్ పోలీసులకు పంపించాం." అని తెలిపారు. ఈ సూసైడ్ అంశంపై విజయశాంతి రెడ్డి భర్త తాజాగా మాట్లాడారు. "నా భార్య ధైర్యవంతురాలు, ఎందుకు ఆత్మహత్య చేసుకోండి దేవునికి తెలియాలి.. నాకు ఎలాంటి సమాచారం లేదు. చివరిసారిగా నేను నా భార్యతో మాట్లాడినప్పుడు పిల్లల ఎదుగుదల గురించి మాట్లాడాము.. మా ఇద్దరి మధ్య ఎలాంటి విభేదాలు లేవు.. నేను దుబాయ్ లో ఉన్నను.. నాకు ఎలాంటి విషయం తెలియదు.. ఆర్థికంగా కుటుంబ పరంగా సమస్యలు లేవు.. ఆఫీసులో ఏదైనా సమస్య ఉంటే నాకు చెప్పేది, కానీ సమస్యలు లేవు.. నా కూతురుతో మాట్లాడాను జేఈఈ ఎగ్జామ్స్ బాగా రాసానని దాడి అని చెప్పింది.. కొడుకు కూతురుకి మంచిగా చదువుకొమణి చెప్పాను.. విజయశాంతి రెడ్డి మొబైల్ ఫోన్, ల్యాప్ టాప్ ను జజూ పోలీసులకు పంపారూ రైల్వే పోలీసులు. పోలీసులు దర్యాప్తు చేస్తే నిజాలు బయటకు వస్తాయి.. ఎలాంటి విషయాలున్న మేము కులంకషంగా మాట్లాడే వాళ్ళం. నేను షాక్ లో ఉన్నాను.. నా భార్య చేస్తున్న సంస్థ లో అక్కడ కూడా ఎలాంటి సమస్యలు లేవు.. విజయ రెడ్డి తో 29న మాట్లాడాను, 28న కూతురుతో మాట్లాడాను.. ఎవరి పైన నాకు అనుమానం లేదు మరొకసారి ఫిర్యాదు చెయ్యను.. సూసైడ్ నోట్ లోనూ ఏం సమాచారం లేదు.. లోన్లీనెస్ ఫీల్ అయి సూసైడ్ చేసుకుందా తెలియదు.. పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేయాలి." అని భర్త స్పష్టం చేశారు.

## మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో చెక్కుల పంపిణి

**టిమీడియా,ఫిబ్రవరి3,ధర్మారం:**



పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం: కాంగ్రెస్, పార్టీమండల అధ్యక్షుడుగా గిరెడ్డితిరుపతిరెడ్డి, మండలం లోనిబొ మ్మారెడ్డిపలి ్లగ్రామం లోకాంగ్రెస్, పార్టీమండల అధ్యక్షులుగాగి రెడ్డితిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలఅధ్యక్షులు తిరుపతి మాట్లాడుతూ. అనారోగ్యంతో బాధపడుతూ .ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నకుటుంబాలకు ఈచెక్కులుఎంతోఊరటనిస్తాయని ఆయనపేర్కొన్నారు. కాంగ్రెస్ప్ర భుత్వంప్రజా సంక్షేమ మేధ్యేయంగాపని చేస్తుందని,అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలాకృషి చేస్తామనిఎ ్మహీఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్ తిరుపతి, పార్టీ నాయకులు,జనగామ తిరుపతి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశువుల సంతలో పోలీసుల నిఘా

**టిమీడియా,ఫిబ్రవరి03,ఎండపల్లి:**



మండలంలోని రాజారాంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం నిర్వహించేపశువులవార సంతక్రయ విక్రయదారులతో కిక్కిరిసిపోయింది. ఈసంతకుఉమ్మడి జిల్లానుండేకాకుండా, ఇతరజిల్లాలనుండికూ డావ్యాపారులుభారీగాత రలిరావ దంతోసం తప్రాంగ ణంకళకళలా డింది. ఈ సంతలో వారానికిలక్షలాదిరూపాయలనగదు చేతులుమారు తుండటంతో, ఎలాంటి అవాంఛ నీయసంఘటనలు జరగకుండాపోలీసులు పటిష్టబ ందోబస్తు నిర్వహించారు. ఎండపల్లి, వెల్గటూర్ ఉమ్మడి మండలాల ఎస్సై ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది సంతలో నిరంతరం గస్తీ చేపట్టారు. ఈగస్తీనిర్వహణలో వున్న ఏఎస్సైశ్రీనివాస్ మాట్లాడుతూసంతకువచ్చే రైతులు,వ్యాపారులు తమ వెంట తెచ్చుకు నేనగదు విషయంలో అత్యంతజాగ్రత్తగా ఉండాలని సూచించారు. దొంగతనాలు, మోసాలకు తావులేకుండా అపరిచితుల పట్లఅప్రమత్తంగాఉండాలి అని ఎవరిపైన అయినా అనుమానం కలిగితేవెంటనే పోలీసులకుసమా చారంఅందిం చాలి అనిదూర ప్రాంతాల నుండి వచ్చే వ్యాపారులకు పూర్తి భద్రతాభరో సాక ల్పిస్తామని అన్నారు. ఈ నిఘా పర్యవేక్షణ లో ఏఎస్సై శ్రీనివాస్,కానిస్టేబుల్ వెంకట్ పాల్గొన్నారు.




## జిల్లా జైలు నుంచి మహిళా ఖైదీ పరార్

**టీ మీడియా, ఫిబ్రవరి3 , ఆదిలాబాద్ :**
జిల్లా జైలు నుంచి మహిళా ఖైదీ పరార్ !ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లా జైలు నుంచి మహిళా ఖైదీ పరార్ అయిన ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. పరారైన ఖైదీని షబానా బేగంగా పోలీసులు గుర్తించారు. రిమ్స్ అసుపత్రికి చికిత్స కోసం తరలించిన సమయంలో ఈ మహిళా ఖైదీ తప్పించుకున్నట్లు పోలీసులు తెలిపారు. దొంగతనం కేసులో షబానా బేగం అరెస్ట్ అయి జైలుకు వెళ్లింది. ఈ మహిళా ఖైదీ ఆదిలాబాద్ జిల్లా జైలు నుంచి తప్పించుకుని బాసరలో ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఆమెను అదుపులోకి తీసుకోవడానికి ఆదిలాబాద్ పోలీసులు బాసర వెళ్లారు. జైలు శిక్ష అనుభవిస్తున్న మహిళా ఖైదీలు పోలీసుల నుంచి తప్పించుకుని పారిపోయిన ఘటనలు చాలా అరుదు. ఆదిలాబాద్?లో ఈ ఘటన జరగడంతో స్థానికంగా ఈ విషయం హాట్ టాపిక్ అయింది. ఇదిలా ఉండగా.. జైలుకు వచ్చే ప్రతి ఖైదీని నిబంధనల ప్రకారం.. ఆరోగ్య పరీక్షలు చేయించిన తర్వాతే జైళ్లలోకి పంపుతారు. ఇలా హెల్త్ స్క్రీనింగ్‌లో గుర్తించిన జబ్బుల ఆధారంగా వారికి అవసరమైన చికిత్సను అందిస్తున్నారు. ఈ మేరకు ప్రతి అండర్ ట్రయల్ ఖైదీ సహా శిక్షలు అనుభవిస్తున్న ఖైదీలకు సంబంధించి పటిష్టమైన హెల్త్ రికార్డులను అధికారులు రూపొందించారు. ఈమేరకు సెంట్రల్ జైళ్లు, జిల్లా జైళ్లలో ప్రత్యేకంగా డాక్టర్లను నియమించారు. గుండె ఆపరేషన్లకు అవసరమైన మెడిసిన్స్ కోసం అధికారులు గతేడాది రూ.11.59 లక్షలు ఖర్చు చేశారు. మహిళా జైళ్లలో గర్భంతో ఉన్న ఖైదీల ఆరోగ్యం పట్ల జైళ్లశాఖ ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది.

## ట్రాక్టర్ బోల్తా.. నలుగురు కూలీలు మృతి

**టీ మీడియా, ఫిబ్రవరి3, జగిత్యాల:**



జిల్లా మల్లాపూర్ మండలం మొగిలిపేట సమీపంలో ట్రాక్టర్ బోల్తా పడి నలుగురు మృతి చెందిన ఘటన విషాదం నింపింది. కూలి పనులకు వెళ్లి తిరిగి వెళుతుండగా అదుపుతప్పి కూలీలతో వెళుతున్న ట్రాక్టర్ నీటి గుంటలో పడిపోయింది. చనిపోయిన నలుగురు మహిళలు మొగిలిపేట గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్?లో మల్లన్న జాతర జరుగుతోంది. దీంతో.. ఈ జాతరకు వచ్చి తిరిగి వెళ్తుండగా ప్రమాదం జరిగిందని స్థానికులు భావించారుకూలి పనులు ముగించుకుని కూలీలతో తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిసింది. ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు, రెస్క్యూ టీం రంగంలోకి దిగారు. మిగిలిన కూలీలను కాపాడే ప్రయత్నం చేశారు. కొందరు కూలీలకు స్వల్ప గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్ తెలిసిన దారేననే కాన్ఫిడెంట్?గా చీకట్లో స్పీడ్?గా వెళ్లడం వల్లే ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

# రీ ఎంట్రీలో అదరగొట్టిన తెలుగోడు..

- టీ20 వరల్డ్‌కప్ వార్మప్ మ్యాచ్‌లో భారత్-ఏ ఘన విజయం

**టీ మీడియా, ఫిబ్రవరి3 , క్రికెట్ :**
టీమిండియా యువ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ తిలక్ వర్మ రీ ఎంట్రీలోనే తన ప్రతిభను చాటుకున్నాడు. శస్త్రచికిత్స కారణంగా ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌కు దూరమైన ఈ ఎడమచేతి బ్యాట్స్‌మన్ ఇప్పుడు పూర్తిస్థాయి మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించి మైదానంలోకి అడుగుపెట్టాడు. టీ20 వరల్డ్‌కప్ 2026కు ముందు జరుగుతున్న వార్మప్ మ్యాచ్‌ల్లో భాగంగా భారత్–ఏ జట్టు తరపున యూఎస్‌ఏపై బరిలోకి దిగిన తిలక్ వర్మ చురుకైన ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. అతని ప్రదర్శన భారత జట్టుకు మంచి సంకేతంగా మారింది. సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన తిలక్ వర్మ ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. కేవలం 24 బంతుల్లోనే 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 38 పరుగులు సాధించాడు. ముఖ్యంగా షాట్ల ఎంపిక, స్ట్రైక్ రొటేషన్‌లో అతని నైపుణ్యం స్పష్టంగా కనిపించింది. గాయానంతరం ఎలాంటి అసౌకర్యం లేకుండా బ్యాటింగ్ చేయడంతో పాటు




ఫీల్డింగ్‌లోనూ చురుకుగా కదిలి తన ఫిట్‌నెస్‌పై సందేహాలకు చెక్ పెట్టాడు. టీ20 వరల్డ్‌కప్ దృష్ట్యా అతని ఈ ఫామ్ భారత జట్టుకు పెద్ద ఊరటనిచ్చే అంశంగా మారింది. మ్యాచ్ విషయానికి వస్తే భారత్–ఏ జట్టు 38 పరుగుల తేడాతో యూఎస్‌ఏపై ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్–ఏ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 238 పరుగుల భారీ స్కోర్ చేసింది. టాప్ ఆర్డర్ బ్యాటర్ జగదీశన్ అద్భుత శతకంతో మెరిశాడు. అతను 55 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్సర్లతో 104 పరుగులు చేసి జట్టుకు బలమైన పునాది వేశాడు. కెప్టెన్ ఆయుష్ బదోని కూడా దూకుడుగా ఆడి కేవలం 26 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో అజేయంగా 60 పరుగులు సాధించాడు. మధ్యలో తిలక్ వర్మ వేగవంతమైన ఇన్నింగ్స్ జట్టుకు మరింత ఊపునిచ్చింది. 239 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన యూఎస్‌ఏ జట్టు ప్రారంభంలో కొంత పోరాటం చూపించినప్పటికీ చివరికి భారత బౌలర్ల ముందు నిలవలేకపోయింది. 19.4 ఓవర్లలో 200 పరుగులకు ఆలౌటైంది. యూఎస్‌ఏ బ్యాటర్లలో ఆండ్రీస్ గాస్ 44 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, సంజయ్ కృష్ణమూర్తి 41 పరుగులు చేశాడు. అయితే భారత బౌలింగ్ దాడిని ఎదుర్కోవడంలో వారు విఫలమయ్యారు. భారత్–ఏ బౌలర్లలో రవి బిష్ణోయ్ అద్భుతంగా బౌలింగ్ చేసి మూడు కీలక వికెట్లు తీసుకున్నాడు. నమన్ ధీర్, ఖలీల్ అహ్మద్ చెరో రెండు వికెట్లు పడగొట్టి జట్టుకు విజయాన్ని ఖాయం చేశారు. మొత్తంగా బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమిష్టి ప్రదర్శన కనబరిచిన భారత్–ఏ జట్టు వార్మప్ మ్యాచ్‌లో సత్తా చాటి టీ20 వరల్డ్‌కప్‌కు ముందు మంచి ఆత్మవిశ్వాసాన్ని సంపాదించింది. తిలక్ వర్మ రీ ఎంట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలవడం భారత అభిమానులకు ఉత్సాహాన్ని కలిగించింది.

## పిల్లలకు విషమిచ్చిన తల్లి.. కూడా చనిపోయింది

**టీ మీడియా, ఫిబ్రవరి3, కరీంనగర్:**



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రేకుర్తిలో పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనలో తల్లి మృతి చెందగా.. పిల్లల పరిస్థితి విషమంగా ఉంది. సోమవారం రాత్రి శిరీష పురుగుల మందు తాగింది. తల్లీ–పిల్లలను కరీంనగర్‌లోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం శిరీష చనిపోయింది. కూతురు, కుమారుడికి హాస్పిటల్‌లో వైద్యం కొనసాగుతుంది. కుటుంబ కలహాలతో శిరీష పురుగుల మందు తాగిందని తెలిసింది. ఆ తర్వాత చిన్నారులైన కూతురు హాసిని, కుమారుడు హర్షిత్?కు పురుగుల మందు తాగించింది. మృతురాలి పుట్టింటి ఊరు సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట. ఐదేళ్ల క్రితం రేకుర్తి గ్రామానికి చెందిన కిషోర్‌తో వివాహం జరిగింది. ఇటీవల ఇంట్లో కలహాలు ఎక్కువ కావడంతో మానసిక ఆవేదనతో ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు బంధువులు చెబుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇద్దరు కానిస్టేబుళ్లను ఢీ కొట్టిన కంటైనర్ టీ మీడియా, ఫిబ్రవరి3 , మిర్యాలగూడ :మిర్యాలగూడలో ఇద్దరు కానిస్టేబుళ్లను ఢీ కొట్టిన కంటైనర్నల్లగొండ జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. మిర్యాలగూడ ఆర్టీఏ కార్యాలయం సమీపంలో అతివేగంతో వచ్చిన కంటైనర్ బైక్ ను ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్ పై ఉన్న ఇద్దరు కానిస్టేబుళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు హుటా హుటిన పోలీస్ వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఫిబ్రవరి 4న సీఎం సభ నేపథ్యంలో విధులు నిర్వహించేందుకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఫిబ్రవరి 4న మిర్యాలగూడ మండలం గూడురు గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఉంది. సీఎం టూర్ కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం

**టి మీడియా, ఫిబ్రవరి 3, కొడిమ్యాల :**



మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సీఎం కప్ 2 వ ఎడిషన్ మండలస్థాయి క్రీడా ఎంపిక పోటీలు మంగళవారం విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహశీల్దార్ యం.కిరణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ..క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. అనంతరం ఎస్సై సందీప్ తో కలిసి పలు క్రీడా అంశాల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యం.కిరణ్ కుమార్, ఎంఈవో ఎ.శ్రీనివాస్, ఎస్సై ఎస్.సందీప్, ఎస్జీఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి లక్ష్మీరాంనాయక్, స్థానిక హైస్కూల్ హెచ్‌ఎం ఎ.విజయేందిర, ఎస్జీఎఫ్ మండల కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య, హమీదుల్లాఖన్, పీడీలు బీరయ్య, శివకృష్ణ, మల్లయ్య, అనూప్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## రూ.2.20 లక్షల జరిమానా

**టీ మీడియా, ఫిబ్రవరి3, హైదరాబాద్:**
తప్పుడు రిపోర్టులు ఇచ్చిన వ్యవహారంలో విజయ డయాగ్నోస్టిక్ సెంటర్?కు రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ జరిమానా విధించింది. బాధితురాలు అనుభవించిన మానసిక వేదనకు, ఆర్థిక నష్టానికి రూ.2.2 లక్షల పరిహారం చెల్లించాలని విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ నిర్వాహకులను ఆదేశించింది. అంతేకాదు.. బాధితురాలికి అయిన 20 వేల కోర్టు ఖర్చులను, 17 వందల స్కాన్ ఫీజును బాధితురాలికి చెల్లించాలని విజయ డయాగ్నోస్టిక్ సెంటర్?కు స్పష్టం చేసింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. మార్చి 15, 2024న ఆర్.భార్గవి అనే గర్భిణి మహిళ ఎన్ టి స్కాన్ చేయించుకోవడానికి దిల్ సుఖ్ నగర్ విజయ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు వెళ్లింది. ఆమెకు ఎన్ టి స్కాన్ చేసిన విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ సిబ్బంది.. కడుపులో పిండం ఆరోగ్యంగా ఉందని.. ఎలాంటి ఇబ్బంది లేదని.. రిపోర్ట్స్ నార్మల్ ఇచ్చారు. అయితే.. ఆ తర్వాత సదరు మహిళ గైనకాలజిస్ట్‌ను కలిసింది. ఆ సమయంలో పిండం మెడపై తిత్తి ఉన్నట్లు గైనకాలజిస్ట్‌కు అనుమానం వచ్చింది. మరోసారి ఎన్ టి స్కాన్ చేయించుకోవాలని గైనకాలజిస్ట్ సూచించింది. విజయ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో కాకుండా మరో స్కానింగ్ సెంటర్‌లో భార్గవి స్కాన్ చేయించుకోగా గైనకాలజిస్ట్ అనుమానమే నిజమైంది. కడుపులోని శిశువు మెడపై 11ఎంఎం సిస్ట్ ఉందని తేలడంతో విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ ఫేక్ రిపోర్ట్ నిర్వాకం బయటపడింది. విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ రిపోర్ట్స్ నమ్ముకుని ఉంటే.. ప్రసవం సమయంలో తల్లీబిడ్డల ప్రాణాలకు ప్రమాదం కలిగేదని గైనకాలజిస్ట్ చెప్పారు. గైనకాలజిస్ట్ సూచన మేరకు గర్భం తీయించుకోవడంతో ప్రమాదం తప్పిందని బాధిత మహిళ అయిన భార్గవి తెలిపింది. తనకు జరిగిన అన్యాయానికి విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ నిర్వాహకులకు గుణపాఠం చెప్పాలని నిర్ణయించుకుని రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించింది. ఈ కేసులో పూర్వాపరాలను పరిశీలించిన రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్.. విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ తప్పుడు రిపోర్టులు ఇచ్చిందని నిర్ధారించింది. బాధితురాలికి నష్ట పరిహారం, కోర్టు ఖర్చులు స్కాన్ కోసం ఆవిడ నుంచి వసూలు చేసిన 17 వందల రూపాయలతో సహా చెల్లించాలని విజయ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఆదేశించింది.

